మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 134 | కర్నూలు | మంగళవారం జూన్ 10, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు



### రెండు నెల్లోల వాట్సాప్ ద్వారా ఇక అన్ని సేవలు
### స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు

అమరావతి,జూన్9(శ్రీచక్ర) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు- తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధమైనట్లు- చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉ ంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె-క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళు తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

# టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

### యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
### సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం
### మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన

విజయవాడ,జూన్9((శ్రీచక్ర) ): టీవీ చర్చలో అమరావతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు.

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

### సమాజ పురోగతికి విద్య దోహదం..
### విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..
### విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...
### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



విజయవాడ,జూన్9((శ్రీచక్ర) పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ -2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉ మామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర -2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని, ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్ర భాగాన నిల్పడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరింత ప్రోత్సహించి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వినూత్నంగా "షైనింగ్ స్టార్స్" పేరుతో అవార్డులను ప్రాధానం చేయడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారిలోనూ వారి తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసం నింపి గౌరవ భావం కలిగించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభతో పాటు పట్టుదల ఉ ంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన అధిరోహించవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలామ్ లాంటి వారి విజయ గాథలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉ పాధ్యాయుల కృషి, నిబద్ధత ఎంతో గొప్పదన్నారు.

## శరవేగంగా రహదారుల నిర్మాణం

### జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
### రహదారుల నిర్మాణంపై సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,జూన్9(శ్రీచక్ర) రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు- ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు.

## మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి,జూన్9(శ్రీచక్ర) : అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూమలు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా? అని నిలదీశారు. వాక్ స్వాతంత్య్రం పేరుతో మహిళలను నోట కొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను



ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు.

# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

### జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం
### చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు
### వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు

అమరావతి,జూన్9((శ్రీచక్ర) ): ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు.



ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు.

## మహిళలను కించపరిచేలా చర్చలా?

### బేషతుగా భారతి క్షమాపణలు చెప్పాలి
### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

చిత్తూరు,జూన్9( : అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆమె చిత్తూరులో మీడియాతో మాట్లాడారు. రాజధానికి వ్యతిరేకంగా సాక్షి ఛానల్‌లో మాట్లాడటం అవమానకరమన్నారు. మహిళలను అవమానించడంపై జగన్ క్షమాపణ కోరితే సంతోషిస్తానని తెలిపారు. సాక్షి పత్రిక, ఛానెల్ ప్రజాసమస్యల్ని విస్మరించి వైకాపాకు ప్రచారం చేస్తున్నాయని, ప్రజా సమస్యల్ని విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో క్షమాపణలు చెప్పడం వైఎస్ భారతీరెడ్డి బాధ్యత అని షర్మిల స్పష్టం చేశారు. వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పడంలో తప్పులేదన్నారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడిన ఏ మాట కూడా క్షమించరానిదని ఆమె అభిప్రాయపడ్డారు. అమరావతిపై వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఏపీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పారు. ఈ అంశంపై ఇప్పటి వరకు వైసీపీ కానీ, సాక్షి మీడియా కానీ క్షమాపణ చెప్పలేదని వైఎస్ షర్మిల గుర్తు చేశారు.

# సంపాదకీయం

## కోలుకుంటున్న పహల్గాం

ఎంతో కష్టపడి ఒక అడుగు ముందుకు వేస్తే కలిసి రాని కాలం పదడుగులు వెనక్కి తోసినట్టుంది కశ్మీర్ అభివృద్ధి పరిస్థితి. ఉగ్రవాదుల పు ణ్యమా అని అక్కడి సామాన్య ప్రజల అవస్థలు 'కక్కలేక, మింగలేక' అన్నట్టుగానే ఉ న్నాయి. అత్యంత దుర్మార్గమైన పహల్గామ్ దాడి తర్వాత కశ్మీర్‌లో కొత్త సంక్షోభం తలెత్తుతోంది. అదే పర్యాటక వినాశనం. ఏప్రిల్ 22, 2025న పహల్గాంలోని బైసరన్ లోయలో అమాయక పర్యాటకులపై దుర్మార్గపూరితమైన దాడి జరిగిందిఫలితంగా 26 మంది అత్యంత విషాదకరంగా ప్రాణాలు కోల్పోయారు. ఆ వెంటనే, ఆ ప్రాంతంలో గణనీయమైన అశాంతి నెలకొంది. ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న వారి ఇళ్లను అధికారులు కూల్చివేశారు. చాలామందిని అదుపులోకి తీసుకున్నారు. కశ్మీర్‌లోని 87 పర్యాటక ప్రదేశాలలో 48 ప్ర దేశాల సందర్శనలను కూడా నిషేధించారు. పర్యాటక రంగంపై ఎక్కువగా ఆధారపడిన ఈ ప్రాంతంలో స్థానిక ఆర్థిక వ్యవస్థను ఇది తీవ్రంగా ప్రభావితం చేసిం ది. దాడి తర్వాత కొన్ని వారాల నుంచి హోటళ్ళు, విమానాల రద్దు గణనీయంగా పెరిగాయి. చాలామంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టారు. వేరే మార్గం లేకపోవడంతో చాలా హోటళ్ళు తమ సిబ్బం దిని తొలగించాల్సి వచ్చింది. వీరిలో చాలామంది కశ్మీర్‌లోని చిన్న పట్టణాల నుంచి వలస వచ్చినవారు. కాగా, తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ కశ్మీర్‌లోని చినాబ్ వంతెనను ప్రారంభిస్తూ, అభివృద్ధిని ఉగ్రవాదులు ఎంతగా దెబ్బతీయాలని చూసినా ఆపేది లేదని స్ప ష్టం చేశారు. కశ్మీర్ ప్రజలకు జీవనాధారమైన పర్యాటకాన్ని పాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ కుట్రకు వ్యతిరేకంగా జమ్మూ కశ్మీర్ ప్రజలు నిలబడిన విధానాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈసారి కశ్మీర్ ప్రజలు చూపిన బలం పాకిస్తాన్‌కు మాత్రమే కాక యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉ గ్రవాదానికి స్పష్టమైన సందేశాన్ని పంపినట్టయ్యిందని" ప్రధాని మోదీ పేర్కొన్నా రు. జమ్మూ కశ్మీర్ యువత ఇప్పుడు ఉ గ్రవాదానికి తగిన సమాధానం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఉత్తర భారతదేశంలోని జమ్మూ కశ్మీర్‌కు చెందిన అనంత్‌నాగ్ జిల్లాలోని పట్టణమే పహల్గాం. అనంతనాగ్ నగరానికి 45 కి.మీ. దూరంలో, లిడ్డర్ లోయలో, లిడ్డర్ నది ఒడ్డున, హిమాలయాలలో సముద్రానికి సుమారు 7,200 అడుగుల ఎత్తులో ఉంది. పహల్గాం ప్రసిద్ధ పర్యాటక కేంద్రమేకాక హిల్ స్టేషన్ కూడా. ఇది హిందువులు అత్యంత పవిత్రంగా భావిం చి, ప్రతీ ఏడూ జరిపే సాహసోపేత యాత్ర అమర్‌నాథ్‌కు ప్రారంభ స్థానం. సంవత్సరం ప్రపంచం నలుమూలల నుం చి వేలాదిమంది పర్యాటకులు పహల్గాంకు వస్తుంటారు. 2025లో పహల్గాం ఉగ్రదాడి జరిగిన నాటినుంచి ఇక్కడ పర్యాటకం పెద్ద ఎత్తున మూలకు పడింది. 'పహ ల్గామ్' అనే పేరు కశ్మీరీ పదాల నుంచి వచ్చింది. 'పుహేల్' అంటే 'గొర్రెల కాపరి', 'గోమ్' అంటే 'గ్రామం' అని అర్థం. ఇది కాలక్రమేణా పుహెల్గోమ్‌గా, పహల్గామ్‌గా మారింది. ఈ పట్టణ ప్రదేశం చుట్టుపక్కల అనేక పచ్చిక బయళ్లు ఆకర్షణీయంగా యాత్రికులకు కనువిందు చేస్తుంటాయి. ఇక్కడ బఖర్వాల్ ప్రజలు వేసవికాలం నుం చి చలికాలం ప్రారంభం వరకు వారి పశువులను మేపుకుంటూ తాత్కాలిక నివాసం ఏర్పరచుకుంటారు. హిందూ సంప్రదాయాల ప్రకారం పహల్గామ్‌ను మొదట బై ల్‌గావ్ (ఎద్దుల గ్రామం) అని పిలిచేవారు. అమర్నాథ్ గుహలోకి ప్రవేశించే ముందు శివుడు, నందిని ఇక్కడే విడిచి పెట్టాడని ఒక పురాణ కథనం ప్రచారంలో ఉంది. స్థానికంగా పత్రికల వారికి అందిన సమాచారం ఇలా ఉంది. శ్రీనగర్‌లోని ఒక హోటల్ యజమాని షోకెట్ అహ్మద్ మాట్లాడుతూ, దాడి జరిగినప్పటి నుంచి బుకింగ్‌లు జరగలేదని, మొత్తం 26 గదులు ఖాళీగా ఉన్నాయని నివేదించారు. అతను ముందస్తు చెల్లింపులను తిరిగి చెల్లించారు. ఆర్థిక పరిమితుల కారణంగా తన 15 మంది సిబ్బందిలో ముగ్గురిని మాత్రమే కొనసాగిస్తున్నారు. షోకెట్‌కు సుమారు రూ. 10 లక్షల మేర నష్టా లు సంభవించగా, ఇంకా కొనసాగుతున్న ఖర్చులు ఉ న్నాయి. కానీ, ఆదాయం మా త్రం లేదు. బారాములా జిల్లాలోని పల్హల్లన్ గ్రామానికి చెందిన వలస కార్మికుడు, శ్రీనగర్‌కు చెందిన జకురాలోని ఒక హోట ల్లో మాజీ హౌస్‌కీపర్ అయిన ఇర్ఫాన్ లోన్ దాడి తర్వాత కొద్దిసేపటికే తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. "నేను నిస్సహాయుణ్ణయ్యాను" అని బాధతో అన్నాడుశ్రీనగర్‌లోని ఖన్యార్లోని ఒక హోటల్లో వె యిటర్‌గా పనిచేస్తున్న ఇంతియాజ్ ఆహ్, ఆ ప్రాంతంలో పర్యాటకులు తగ్గుముఖం పట్టడంతో తన ఉద్యోగాన్ని ఎలా వదిలివేయమని అడిగారో చెప్పుకొచ్చాడు. తన కుటుంబంలో ఏకైక జీవనాధారమైన ఇంతియాజ్ ఈ సవాలుతో కూడిన సమయంలో వారికి ఆహారం అందించడానికి పడరాని కష్టాలు పడుతున్నాడు. పర్యాటక పరంగా సమస్యలను ఎదుర్కొంటున్నది ఒక్క హోటల్ కార్మికులు మాత్రమే కాదు. సోనామార్గ్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ పర్యాటకుల కోసం గుర్రపు స్వారీలు నిర్వహిస్తాడు. "నేను సాధారణంగా పర్యాటకులను గుర్రంపై పచ్చిక బయళ్ల గుండా తీసుకెళుతుంటా ను. దీనిద్వారా రోజుకు 2,000 రూపాయలు సంపాదిస్తాను. కానీ, ఇప్పుడు నాకు చేసుకోవడానికి ఆ పని లేదు. ఇంట్లోనే ఖాళీగా కూర్చోవాల్సి వస్తున్నది" అని అతను వాపోయాడు. శ్రీనగర్‌లోని మొఘల్ గార్డెన్స్‌కు దారితీసే బౌలేవార్డ్ రోడ్డులో వీధి వ్యాపారి అయిన షానవాజ్, దాల్ సరస్సు దగ్గర కస్టమర్ల కోసం ఎదురు చూస్తూ ఉంటాడు. "నేను ఇక్కడ గత 10 సంవత్సరాలుగా ఫలూడా ఐస్ క్రీం అమ్ముతున్నాను. ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. గతంలో రోజుకు సుమారు 3,000 రూపాయలు సంపాదించే వాడిని, ఇప్పుడు 500 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నాను. పాఠశాల కష్టంగా ఉంది.

# మహానంది క్షేత్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం

## సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే దేవదాయ శాఖ ప్రథమ కర్తవ్యం





నంద్యాల, జూన్ 9 (శ్రీచక్ర): రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేడు పవిత్ర మహానంది క్షేత్రాన్ని సందర్శించారు. సోమవారం ఈ సందర్భంగా శ్రీశైల శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి , దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మంత్రిని ఘనంగా స్వాగతించారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల చేతుల మీదుగా మంత్రికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయం పరిసరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా మంత్రి ఆనం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనంలో మొదటి మరియు రెండవ అంతస్తులకు సంబంధించిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అదేగాక, 55 వసతి గదులకు సంబంధించిన నూతన కాంప్లెక్స్‌ను మంత్రి ప్రారంభించారు. మరియు 75 లక్షల విలువైన స్థాయిన్ లెస్ స్టీల్ క్యూలైన్ పనులను ప్రారంభించారు. రుద్రగుండ పుష్కరుణి పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే తమ్మాడపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈరోజు నంద్యాల జిల్లాలోని పరమ పవిత్రమైనటువంటి నవనందుల్లో ప్రధానమైనటువంటి మహానందిలోని నందీశ్వరాలయం ఒకటి. నేడు ఆలయ ప్రాంగణంలో స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. సహచరం మంత్రివర్యులు ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ తో కలిసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. మహానందిస్వరాలయంలో స్వయంభు నందీశ్వరుడు ఇక్కడ ఏర్పడడానికి గల కారణం ఆవుల మందలోని గోవులు ఒక పుట్ట దగ్గరకు వచ్చి ఆ పుట్టలో పాలు పోస్తున్న సమయంలో అది చూసిన ఆవుల కాపరి ఆవును మందలించడంతో ఒక్కసారి బెదిరినటువంటి ఆవు పుట్టను తట్టడంతో, అక్కడ నందీశ్వరుడు ప్రత్యక్షమవడంతో ఇది నందీశ్వరాలయం గా మహానందిగా ఉద్భవించింది. ఇది శతాబ్దాల కాలం నుంచి లక్షలాది మంది శైవ భక్తుల రాకతో ఇది ప్రముఖ క్షేత్రంగా విరజిల్లుతుంది.. నేను అయిదు దశాబ్దాల క్రితం సందర్శించడం జరిగింది. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని దర్శించడంతో పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి.. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో నేడు ఈ దేవాలయం దర్శించడం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాలను త్వరలోనే దర్శించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ను ఘనంగా నిర్వహిస్తున్నాము. ప్రతి ఆలయంలోకి వచ్చేటువంటి భక్తులకు మా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. త్వరలో అన్ని ప్రముఖ దేవాలయంలో అన్నదానం ఏర్పాట్లకు ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. దేవదాయ శాఖలో ఉన్నటువంటి అర్చకులు దగ్గర నుంచి ప్రతి ఉద్యోగస్తునికి ఇచ్చే జీతాలు రాష్ట్ర ఖజానా నుంచి ఇవ్వడం లేదు మొత్తం డబ్బు భక్తులు ఇచ్చేటువంటి హుండీ కానుకలు, స్వామి వారి నిధులనుంచి మాత్రం ఇస్తున్నాను.. కాబట్టి ప్రతి రూపాయి చాలా బాధ్యతయుతంగా ఉపయోగించడం జరుగుతుంది. నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఆలయాలు ప్రముఖమైన ఆలయాల్లో రాతి కట్టడాలు ఉండేలాగా చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి దృష్టిలో కూడా ఈ విషయాన్ని పెట్టి చారిత్రాత్మక కట్టడాలు ఆధ్యాత్మికత దెబ్బతినకుండా చూస్తాం. ఇప్పటికే చారిత్రాత్మక కట్టడాలు సంపదను కాపాడుకునేందుకు వందల సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్తో తో మమేకమై శ్రీకాళహస్తి, విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచల ఆలయం అభివృద్ధి పనులు పూర్తి చేశాం. ప్రస్తుతం శ్రీశైలంలో పనులు జరుగుతున్నాయి. ఆలయ భూములు అన్యక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశాము. పట్టణ ప్రాంతాల్లో దేవదాయ సంబంధించిన ఆస్తులు ఉంటే వాటిని పక్కా లీజులు ద్వారా ఓపెన్ ఆప్షన్ మార్గంలో లీజుకి ఇస్తామే తప్ప, అమ్మకాలు ముమ్మాటికీ లేవు ఆస్తులు అన్ని దేవుడి పేరు పైనే ఉంటాయి. జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒక కమిటీ ఉంటుంది, కలెక్టర్ చైర్మన్ గా ఒక కమిటీ ఉంది. ప్రతి నెలకు ఒకసారి జిల్లా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులతో మీటింగ్ పెట్టవలసి ఉంటుంది. ఎక్కడ కూడా దేవాదాయ శాఖ కు సంబంధించిన భూములు అన్యక్రాంతం కాకుండా చూస్తాము.. విదేశాలలో కట్టే ప్రతి ఆలయాల్లో రాతిని,గ్రానైట్ ను ఆళ్లగడ్డ నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. భవిష్యత్తులో మహానంది ఆలయాన్ని పునరుద్ధరణ చేసేందుకు సంప్రదింపులు చేస్తాం. నంద్యాల జిల్లా కి సంబందించి దేవాదాయ శాఖ దగ్గర మొత్తం 200 ఆలయాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి, సిక్స్ ఏ, సిక్స్ బి, సిక్స్ సి, సిక్స్ డి కింద ఏడు కోట్ల 34 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసాము ఆలయాల పునరుద్ధరణ కొరకు. వేద పండితులకు సంభావన కింద నెలకు 3000 రూపాయలు ఇస్తున్నాము, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల హామీల్లో తెలిపిన విధంగా అర్చకుల వేతనాలు పెంచాము. మరో రెండు మాసాల్లో మహానందిని పరిశీలన కోసం వస్తాము.. అభివృద్ధి పనులపై మరోసారి పర్యవేక్షిస్తాను. క్షేత్రానికి మరింత ప్రాధాన్యం కల్పిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ కట్టుబడి ఉందని మంత్రి ఆనం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బద్వేలు నియోజకవర్గ ఇన్‌చార్జి రితీష్ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

## రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్






కర్నూలు నియోజకవర్గ దార్శనికత కార్యాచరణ కార్యాలయం ప్రారంభం కర్నూలు, జూన్ 9(శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దా కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర-2047అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశానాన్ని యధావిధిగా కొనసాగించాలి

## విశ్వహిందూ పరిషత్ ,బిసి సామాజిక వర్గం డిమాండ్



మంత్రాలయం , జూన్ ,9 (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని చట్నీహల్లి గ్రామంలో ఉన్న హిందూ స్మశానాన్ని యధావిధిగా కొనసాగించాలని విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు ,చట్నీహల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు .సోమవారం చిట్నిహల్లి గ్రామం నుండి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు యువకులు పెద్దలు దాదాపు 1500 మందితో భారీ ఎత్తున జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు తో మంత్రాలయం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్నేహోళ్ళి గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 113లో 3.83 ఎకరాలు ,114ఎ లో 1.02 ఎకరాలు భూమి గ్రామ అవసర నిమిత్తం హిందూ స్మశాన వాటిక గా వాడుకుంటున్నారని , ఈ భూమి ప్రభుత్వం రికార్డులలో రస్తా పోరంబోకు , సీలింగ్ భూమి గా ఉందని దానిని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామంలో కలిసి మెలిసి ఆ స్థలంలో శవ ఖనన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారన్నారు. ఈ మధ్యకాలంలో గత ప్రభుత్వంలో ఎస్సీ కులం వారికి కొంత భూమి జగనన్న ఇళ్ళు స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందలో కొంత మంది ఇళ్ళు నిర్మించుకున్నారన్నారు. అయితే ఎస్సీ వాళ్లు ఆ స్థలంలో బిసి సామాజిక వర్గానికి చెందిన వారి అంత్యక్రియలు చేయరాదని అడ్డుపడుతుండడంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొందన్నారు. మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు కల్పించుకుంటే తప్ప అంత్యక్రియలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్సీ ముసుగులో క్రిస్టియన్ లో చేస్తున్న కుట్రపూరిత దౌర్జన్యంగా ఉందన్నారు. 400 ఏళ్ల నుంచి హిందూ స్మశానం పై రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. స్మశానంగా వాడుకుంటున్న స్థలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి రెవిన్యూ అధికారులే ఈ సమస్య , ఘర్షణలకు కారణమయ్యారన్నారు. మరికొందరికి అక్రమంగా పొజిషన్ పట్టాలు కూడా మంత్రాలయం తహశీల్దార్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని స్మశాన స్థలంలో ఇచ్చిన ఇళ్ళు పట్టాలు, పొజిషన్ పట్టాలను రద్దు చేసి , హిందూ స్మశానాన్ని యధావిధిగా కొనసాగించాలని , సమస్యకు కారణమైన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత స్మశానంలో అంతిమ కార్యక్రమాలకు అడ్డుపడుతున్న ఎస్సీ, క్రిస్టియన్ల పై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మంత్రాలయం తాసిల్దార్ రవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సిఐ రామానుజులు ఆధ్వర్యంలో మాధవరం ఎస్సై విజయ్ కుమార్, మంత్రాలయం ఎస్ఐ, శివాంజులు, కోసిగి ఎస్సై హనుమంతు రెడ్డి లు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజినేయులు, ఉపసర్పంచ్ వీరనాగప్ప, గ్రామ టీడీపీ నాయకులు చాపల నాగేష్ , మాజీ సర్పంచ్ వెంకటేష్ ,మల్లేష్ , శివలింగప్ప,, హనుమేష్, తిక్క స్వామి, బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు యువకులు పాల్గొన్నారు.



## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూన్ 9(శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నా నలుగురు కుమారులు నాకు అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు మండలం, నిడ్జూరు గ్రామంకు చెందిన కె. సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. 4 ఎకరాల 50 సెంట్ల పొలాన్నినా మరిది లక్ష్మన్న ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, దిగువపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా, మహబూబా బాద్ , లెనిన్ నగర్ కు చెందిన గండికోట శీను అనే వ్యక్తి ఆదోని ట్రాన్స్ పోర్టు ఆఫీసు నుండి లారీ బాడుగ కు తీసుకొని అందులో జెసిబి ని ఎక్కించుకుని మహారాష్ట్ర కు తీసుకెళ్ళాడు , మరి అక్కడి నుండి వరంగల్ జిల్లా కు తీసుకెళ్ళాడు, మొత్తం రూ. 63 వేలు బాడుగ మాట్లాడుకుని రూ. 20 వేలు మాత్రమే ఇచ్చి రూ. 43 వేలు ఇవ్వకుండా చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేస్తున్నాడని న్యాయం చేయాలని ఆదోనికి చెందిన నాగలక్ష్మి ఫిర్యాదు చేశారు. 34 సం. నా కుమారుడు వినయ్ కుమార్ ఒక సంవత్స రంనుండికనిపించడం లేదని ఆచూకి తెలపాలని కర్నూలు, జోహారాపురం గ్రామానికి స్వామి దాసు ఫిర్యాదు చేశారు. వెల్దుర్తికి చెందిన శ్రీశైలం వాసు నా పొలాన్ని ఆక్రమించికోవాలని ప్రయత్నిస్తున్నాడని కర్నూలుకు చెందిన రవి ఫిర్యాదు చేశారు.పొలానికి వెళ్ళేందుకు లేకుండా కంచె వేసి, కేసు రాజీ కావాలని పెద్దమామ వెంకటేష్, రెండవ మామ గోవిందు లు బెదిరిస్తున్నారని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన పార్వతి ఫిర్యాదు చేశారు. మా వీధిలో ఇళ్ళ ముందు ఆటోల్లో కూర్చుని కొంతమంది మద్యం సేవిస్తూ అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడం తో రోడ్డు పై వచ్చి ,పోయే బైక్‌లు కనపడక చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని కర్నూలు బుధవార పేటకు చెందిన చాముండేశ్వరి ఫిర్యాదు చేశారు. ప్రజాఫిర్యాదులపరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల న్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

## అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి

### హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు,అనురాధ



కర్నూలు, జూన్ 09 (శ్రీచక్ర): అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు , అనురాధ అధికారులను కోరారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను కోరారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు గేమ్ చేంజర్స్

**విద్యార్థులు భిన్నమైన ఆలోచనలతో విజయాలు సాధించాలి**
**టెక్నాలజీని వినియోగించుకుని లక్ష్యాలను చేరుకోవాలి**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్**









కర్నూలు, జూన్ 09 (శ్రీచక్ర): విద్యార్థులు గేమ్ చేంజర్స్ అని, విద్యార్థులు భిన్నమైన ఆలోచనలతో విజయాలు సాధించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ గారు తల్లితండ్రులకు సూచించారు. సోమవారం పెద్ద పాడు రోడ్ లోని పుష్ప రాజ్ ఫంక్షన్ హాల్ లో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభా పురస్కారం అవార్డు తో పాటు రూ. 20 వేలు, సర్టిఫికేట్ అందచేయడం చాలా గొప్ప విషయం అన్నారు.. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలను అమలు చేసి విద్యాశాఖ మంత్రి చరిత్ర సృష్టించారన్నారు.. విద్యార్థులు కేవలం సాధకులు మాత్రమే కాదని, భవిష్యత్తులో ప్రపంచాన్ని మార్చే వారు కూడా అవుతారన్నారు. షైనింగ్ స్టార్స్ గా ఎంపికైన వారు మిగతా విద్యార్థులకు స్ఫూర్తి కలిగిస్తారన్నారు.. అత్యధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్స్ స్థాయికి చేరుకున్న విద్యార్థులను విద్యాభివృద్ధి దిశగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.. తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను పిల్లల మీద రుద్దొద్దని మంత్రి తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు జీవితంలో ఏది కావాలను కుంటారో ఆ దిశగా తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. డాక్టర్లు, ఇంజనీర్ లే కాదు, వివిధ రంగాలు ఎన్నో ఉన్నాయ ని మంత్రి పేర్కొన్నారు..ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ టెక్నాలజీని విద్యార్థులు బాగా సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించా లన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి, జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని మంత్రి విద్యార్థులను ప్రోత్సహించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం చాలా నిరుపేద కుటుంబంలో జన్మించారని, వారు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి, భారతరత్న అవార్డు గ్రహీతలయ్యా రన్నారు.. విద్యకు పేదరికం అడ్డం కాదన్నారు..రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని, అన్ని వసతులతో పాటు మంచి ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. ఈ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.. విద్యాశాఖ మంత్రివర్యులు విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు విద్యా వ్యవస్థలో తీసుకొని వచ్చారన్నారు... ఓర్వకల్లు మండలం కాల్వ బుగ్గ రెసిడెన్షియల్ పాఠశాలకు 6 అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే పాణ్యం నియోజకవర్గం 4 మండలాలకు కేజీబీవీ పాఠశాలలకు 5 కోట్ల రూపాయలు, బీసీ, ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు కూడా 3 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు.. చిన్నటేకూరులో ఉన్న ఐఐటి అంబేద్కర్ నీట్ అకాడమీకి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని, మరమ్మతుల కొరకు సిఎస్ఆర్ నిధులు 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. కాబట్టి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో రాణించాలని ఎమ్మెల్యే తెలిపారు.. ఇంచార్జ్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ బోర్డు పరీక్షలలో బాగా రాణించిన విద్యార్థులను సత్కరించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. కుటుంబ జీవితంలో ఎదుర్కొంటున్న అన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, జీవితంలో అన్ని పోరాటాలు ఎదుర్కొని ఒక మైలురాయిని చేరుకోవడం నిజంగా సంతోషంగా ఉందని, ఇది మిగిలిన విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలామంది మంచి మార్కులు సాధించారని, ఇదే స్ఫూర్తిగా తీసుకొని చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు.. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జూనియర్ విద్యార్థులు కూడా మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని ఇదేవిధంగా మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పిల్లలు ఇంత బాగా మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు వెన్నెముకలాగా వెనుక ఉన్నారన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు కూడా వారికి ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ వారి పిల్లలు బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు వచ్చేందుకుగాను ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా శిక్షణ ఇవ్వాలని జేసీ సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన142మంది విద్యార్థులకు, అ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో ప్రతిభ చాటిన35మందివిద్యార్థులువిద్యార్థులకు మంత్రివర్యులు, జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే లు మెడల్, సర్టిఫికెట్ అందజేసి 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డీఈవో శామ్యూల్ పాల్ , డివిఈవో సుధీర్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనంలో భాగం చేసుకోవాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య






కర్నూలు, జూన్ 9 (శ్రీచక్ర): ప్రజలు యోగాను తమ దైనందిన జీవనం లో భాగంగా చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో యోగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రంగోలి, వ్యాసరచన, వకృత్వ, యోగా పోటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు యోగ పట్ల మంచి అవగాహనతో ఉన్నారని, యోగాను ప్రాక్టీస్ చేస్తూ ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా కార్యక్రమాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, యోగాతో రోగాలు దూరం, యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది, యోగా ద్వారా ఆరోగ్యం ఆనందం పొందండి అని ర్యాలీలో ప్రజలు నినాదాలు చేస్తూ మరియు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్నారు. ర్యాలీ లో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి టి సి శాంత కుమారి,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిఎంహెచ్ఓ శాంతి కల, హౌసింగ్ పీడీ చిరంజీవి, డి సి ఓ రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, వెంకటరమణయ్య డ్వామా పిడి, ఆయుష్ డాక్టర్ ప్రసాద్,మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, మెప్మా, ఫారెస్ట్ అధికారులు డి ఆర్ డి ఎ , మెప్మా ఆర్పీలు, సివోలు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్




కర్నూలు నియోజకవర్గ దార్శనికత కార్యాచరణ కార్యాలయం ప్రారంభం

కర్నూలు, జూన్ 9(శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యా తి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దా కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర - 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.




## నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించండి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, జూన్ 9(శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువులోపు వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. ఒక్కొక అర్జీదారుడి నుండి సమస్యను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామికి కానుకలుగా కూలర్లు వెండి శంఖం






రామచంద్రపురం, జూన్ 9(శ్రీచక్ర) దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామంలో గల శ్రీ భీమేశ్వర స్వామి వారికి కానుకగా కూలర్లు, వెండి శంఖం భక్తులు అందజేశారు. ఈమేరు సోమవారం హైదరాబాద్ కు చెందిన అనుమోలు దేవా ,ఆయన కుటుంబ సభ్యులు స్వామివారికి లక్ష రూపాయలు విలువచేసే 8 కూలర్లు ,చండీ హోమం పండితులు జుత్తిక చిన్నా ప్రోత్సాహంతో సమర్పించారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు తంగిరాల రవి కిరణ్ ,నాగలక్ష్మి శైలజ దంపతులు శ్రీ స్వామివారికి 328 గ్రాముల తూకం గల వెండి శంఖం కానుకగా అందజేశారు . ఈసందర్భంగా దాతలకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ , అల్లు దుర్గ భవాని అభినందించారు.

## హసన్ బాధ లో సర్పంచ్ ఆద్వర్యంలో గర్భిణీస్త్రీలకు సీమంతాలు

**ప్రజల్లోకి మోడీ సంక్షేమ పథకాలు వెల్లడి.పేదల సంక్షేమ, సుపరిపాలనలో బిజెపికి 11 వసంతాలు.బిజెపి నేత సర్పంచ్ సతీష్ రావు**







రామచంద్రపురం, జూన్ 9 (శ్రీచక్ర)వికసిత భారత దేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం వేడుక కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు సోమవారం గ్రామ ఉప సర్పంచ్ నీలం గంగాభవాని, జెడ్పీపి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుందరి, స్కూల్ విద్యా కమిటీ వైస్ ఛైర్మన్ కర్రి వీర సత్యవేణి తదితరులు వారిని సౌభాగ్య వస్తువులతో సత్కరించి సీమంతం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి,నారీ శక్తికి కొత్త ఉత్సాహాన్నిస్తూ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని,గర్భిణీ స్త్రీలకు,పాలిచ్చు తల్లులకు ఎన్నో కోట్లు వెచ్చించి అంగన్వాడి ద్వారా పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా ప్రసూతి స్త్రీలకు వేతనంతో కూడిన సెలవలు 12 వారాలు నుండి 26 వారాలకు పెంచారని బిజేపి నాయకులు సర్పంచ్ సతీష్ రావు పేర్కొన్నారు.మోడీ 11 సంవత్సరముల సుపరిపాలనలో భారత దేశ ఆర్ధిక వ్యవస్థను బలపరచి ప్రపంచంలో నాల్గవ స్థానంలో నిలబెట్టారని, రైతు భరోసాకి అనేక పథకాలు అందించారని,ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తానికి గుణపాఠం చెప్పి మన భారత దేశపు త్రిదళ సైన్యాన్ని మరింత ప్రతిష్ట పరిచారని ఈ సందర్భంగా మోడీని సర్పంచ్ ఈసంధర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అనేకమంది, మహిళలు గ్రామస్థులు చోడిశెట్టి బాబులు, పులిదిండి శ్రీను, డ్రాయింగ్ మాస్టర్, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర - 2025 అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,.

**మానసిక, శారీరక ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి -జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,-యోగాంధ్ర - 2025 అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , చదలవాడ నాగరాణి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,.**






భీమవరం జూన్ 9(శ్రీచక్ర )భీమవరం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు స్మృతివనంలో యోగాంధ్ర - 2025 అవగాహన ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, ఐఏఎస్., జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ..మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని, ప్రతిఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాదని, అది సంపూర్ణ ఆరోగ్యానికి, మనశ్శాంతికి మార్గమని అన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, శారీరక దృఢత్వం అలవడుతుందని ఆయన తెలిపారు. యువతలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఒక మంచి మార్గమని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు యువత ఉత్సాహంగా పాల్గొని, కలెక్టర్, ఎస్పీ తో కలిసి యోగా సాధన చేశారు.

## 11 న.ఏఐడీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు పర్యటన విజయవంతం చేయాలి



రామచంద్రపురం, జూన్ 9 (శ్రీచక్ర)ఈనెల 11వ తేదీన అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారని ఆపర్యట విజయవంతం చేయాలని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక (ఉమ్మడి తూర్పు గో దావరి ) జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు కోరారు. ఈ సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై రామచంద్రపురం పట్టణంలో జరిగే సమావేశంలో నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా , మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలి

**-రోజు కొంత సమయం యోగాను ఆచరించినట్లైతే జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండవచ్చు.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**










భీమవరం: జూన్ 9, (శ్రీ చక్ర)భారతీయ వారసత్వ సంపద అయినా యోగాభ్యాసంతో మానసిక వికాసం, ఆరోగ్య కరమైన జీవన విధానం సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.యోగాంధ్ర - 2025లో భాగంగా పర్యాటక ప్రాంతంలో యోగా పేరిట సోమవారం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం నందు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష యోగా విశిష్టతను వివరిస్తూ చెప్పిన యోగాసనాలు అభ్యసన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. భారతీయ వారసత్వ సంపద అయిన యోగ విశిష్టత ను గుర్తించి ఐక్యరాజ్య సమితి 2014 జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించగా అప్పటి నుండి అంతర్జాతీయ యోగ దినోత్సవాలను జరుపుకున్నామన్నారు. జూన్ 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజాగ్ లో జరిగే యోగ కార్యక్రమంలో ప్రధాన మంత్రి పాల్గొననున్న నేపథ్యంలో ఆ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే గత నెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను రాష్ట వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ శిక్షణ కార్యక్రమాలు, కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కూడా యోగ రోడ్డు ను ఏర్పాటు చేసి ప్రతి రోజూ యోగ సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామం, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇదే విధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు జిల్లాలో ఇప్పటికే వశిష్ట గోదావరి వలందలరేవు, పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ రోజున సుమారు రెండు వేల మందితో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద యోగ కార్యక్రమాన్ని జరుపుకోవడం . ఈ నెల 16వ తేదీన పేరుపాలెం బీచ్ లో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. 19వ తేదీన భీమవరం పట్టణం నందు సుమారు ఐదు వేల మంది స్పోర్ట్స్ పర్సన్స్, అథ్లెటిక్స్ తో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం పది లక్షల మందిని యోగాసనాల కార్యక్రమంలో భాగస్వాములు చేసే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగ ను భాగంగా చేసుకుని 45 నిమిషాల పాటు యోగాను రోజూ ఆచరించినట్లైతే జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చన్నారు. యోగ అభ్యసనాలు అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి అడ్డ వంతెన వరకు యోగ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఏఎస్ఆర్ సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ హరి శ్రీనివాస్, యోగ సాధకులు యు.వెంకటేశ్వరరాజు, పి.భవాని, పి.రోహిణి, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో వైభవంగా జిల్లా స్థాయి యోగా ఉత్సవం

**2500 మందితో యోగ సాధనకు వేదికగా మారిన ద్రాక్షారామం పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు**





రామచంద్రపురం, జూన్ 9( శ్రీచక్ర)డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో యోగాంధ్ర?2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా స్థాయి యోగా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 2500 మంది పాల్గొని చేసిన యోగ సాధనకు ద్రాక్షారామ వేదిక గా మారింది.సాంస్కృతిక వారసత్వంతో విరసిల్లే పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా వచ్చిన 2500 మందికి పైగా యోగా ప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ద్రాక్షారామంలో ఈయోగా శిబిరాన్ని నిర్వహించారు.తొలుత ద్రాక్షారామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పిఠాపురం శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం విద్యార్థులుచే యోగాసనాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాట్రేనికోన మండలం , నల్లూరు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమూహంగా ఏర్పడి వివిధ రకాల ఆసనాలు వేశారు. అనంతరం ప్రముఖ యోగ గురువులు పి .రామచంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న యోగ ప్రియులచే కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి: మంత్రి సుభాష్. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూనేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదనిదానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనేల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు.జిల్లా జాయింట్ టి నిషాంతి కలెక్టర్ మాట్లాడుతూ.. యోగాను ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతిరోజూ జీవనశైలిలో భాగంగా చేర్చుకోవాలన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేసిన యోగా ఉత్సవం మన సంస్కృతి, ఆరోగ్యం రెండు కలసి పోవడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు యోగా సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఉత్సాహంగా తమ బాధ్యతలు నిర్వహించగలరన్నారు.యోగాంధ్ర?2025 అనేది ఒక చైతన్యాత్మక ఉద్యమం అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామసభల ద్వారా ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టుతున్నానన్నారు. దీని వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం 'ఆరోగ్య ఆంధ్ర' సాకారతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి రాజకుమారి, రామచంద్రపురం ఆర్డీవో డి .అఖిల, జిఎం ఇండస్ట్రీస్ పి ప్రసాద్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, జిల్లా అధికారులు, ప్రజా ప్రతిని ధులు, ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీ చక్ర

మంగళవారం జూన్ 10 2025

# యువత పరిశ్రమల స్థాపన కై ముందుకు రావాలి

**ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త రావాలి**

**ఆలోచనతో రండి చేయూతనందిస్తాం**

**ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో మంత్రి సుభాష్**






రామచంద్రపురం, జూన్ 9(శ్రీ చక్ర) యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలో గల విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ ఎంఈ ల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ ఎం ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర చైర్మన్ శివ శంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫ్లిప్ కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్స్ ఫ్లిప్కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రొడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు. అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, మంత్రి తండ్రి సత్యం , పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడప్ జేడీయం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, చేనేత మరియు జౌళి శాఖ ఏ డి పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ, మత్స్యశాఖ ఏడి కృష్ణ, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంగా మైక్రో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు..

**పెద్దఅమిరంలో ఎన్టీఆర్ కళావనం ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి శంకుస్థాపన.....**

**రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు**

భీమవరం; జూన్ 9, ( శ్రీ చక్ర)నియోజవర్గం ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురాం కృష్ణంరాజు తెలిపారు. పెద్దఅమిరం పంచాయతీ వద్ద త్రాగునీటి సరఫరా పథకానికి నూతన మైక్రో ఫిల్టర్ బెడ్ అమరిక పనులను పూర్తిచేసీ సోమవారం రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి మైక్రో ఫిల్టర్ బెడ్ ను ప్రారంభించారు. అనంతరం గ్రామ మహిళలకు స్వచ్ఛమైన త్రాగునీటిని బిందులు ద్వారా అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటికొరత లేకుండా స్వచ్ఛమైన నీరు అందించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. కాలువల్లో, డ్రైన్ లలో గృహల ద్వారా వేస్ట్ వాటర్, ఆక్వా చెరువులు నీటిని ఎట్టి పరిస్థితుల్లో కలపరాదని, ఇలా చేస్తే చర్యలు తప్పవన్నారు. చాలా రోగాలు కలుషితమైన నీటిని తాగడం ద్వారానే వస్తాయన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. అనంతరం పెద్దఅమిరం సాయిబాబా గుడి సమీపంలోని పంచాయతీ స్థలంలో ఎన్టీఆర్ కళావనం ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు సరైన భవనం లేకపోవడంతో











భీమవరం పట్టణానికి ఆనుకుని కాళ్ల మండలం పెద్దఅమిరం పంచాయతీ స్థలంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి ఆలోచన చేసి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలలో బెంగుళూరు నుండి వచ్చిన కెనరా బ్యాంక్ ఎండి అండ్ సీఈవో కే.సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం






ఎమ్మిగనూర్,జూన్, 9 (శ్రీ చక్ర):-× క్షుణ్ణంగా పరిశీలించి, అందరి అభిప్రాయాల మేరకే చైర్మన్ పదవి కల్పించాం,× ప్రతి వర్గానికి చైతన్యం తెచ్చిన పార్టీ టిడిపిబి× నూతన పాలకవర్గం యార్డ్ అభివృద్ధికి తోడ్పడాలి, ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి వెల్లడి,× కర్నూలు పార్లమెంట్లో బీసీలను పైకి తెచ్చింది బీవీ మోహన్ రెడ్డి, అని తిక్కా రెడ్డి వెల్లడి,× బీవీ కుటుంబానికి బీసీలు రుణపడి ఉంటామని తేల్చి చెప్పిన,రాఘవేంద్ర రెడ్డి,× గత వైసిపి ప్రభుత్వంలో బీసీలను చిన్న చూపు చూసిందని, కప్పట్రాల బొజ్జమ్మ వెల్లడి,× టీడీపీలో కురుబలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప వెల్లడి,× నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ వాల్మీకి ఆంజనేయులతో పాటు డైరెక్టర్లను మార్కెట్ యార్డ్ సెక్రెటరీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరు ఎంత పని చేశారో అవన్నీ గుర్తు పెట్టుకొని అందరి అభిప్రాయాల మేరకే, అందరికీ సముచిత పదవులు లభిస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అనేక పదవులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. బీసీలకు బివి మోహన్ రెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అగ్రస్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చూసిన ఈ మార్కెట్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నూతన పాలకవర్గంలో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈ మార్కెట్ యార్డ్ కు ఎంతో ఘన చరిత్ర కలిగి ఉందని నూతన పాలకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కల్పించడం జరిగింది తెలిపారు.కర్నూల్ పార్లమెంట్ పరిధిలో బీసీలకు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి పైకి తీసుకొచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని తెలిపారు. టీడీపీలో అందరికీ పదవులు సొంతం అని ఎమ్మెల్యే బీవీ నిరూపించారన్నారు. ఆదోని నెంబర్ వన్ మార్కెట్ యార్డ్ తర్వాత ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ రెండవ స్థానంలో పేరు గాన్చిందనీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య వ్యవసాయ రైతుగా ఉన్నారన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రైతులు బాగుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి.. వైసీపీ వాళ్లు వర్షాలు రావని చేపిన వాళ్లు ఏమి అంటారుని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ హయాంలో ఎవరి ఆస్తి ఎక్కడో ఉందో తెలియని పరిస్థితి అని తెలిపారు. సిబిఎన్ హయాంలో భద్రత ఉందన్నారు. జగన్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కేవలం బటన్ నొక్కడం తప్ప.. ఏమి చేయలేదు. చంద్రబాబును గౌరవించి రాష్ట్రాన్ని పెట్టుబడులు పెడుతున్నారు. బీవీ టెక్స్ టైల్ మూలాన పడిన తీసుకొచ్చారు. గుండ్రవుల ప్రాజెక్టు పూర్తి అయితే రైతులకు ఇబ్బందులు ఉండవు. మోహన్ రెడ్డి ప్రతి వీధిని అభివృద్ధి చేశారు. టీడీపీలో పని చేసిన వారికి పదవులు ఖచ్చితంగా ఇచ్చి న్యాయం చేస్తుంది. బీవీని నమ్ముకున్న వారిని న్యాయం చేస్తారని పేర్కొన్నారు.గత వైసిపి ప్రభుత్వం బీసీలకు చిన్నచూపు చూసిందని కప్పట్రాళ్ల బుజ్జమ్మ తెలిపారు.బీసీలకు సీఎం చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఎంపీ, ఎమ్మెల్యే, తో పాటు కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇచ్చారని తెలిపారు గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూసిందన్నారు. ఎమ్మిగనూరు ప్రజలతో మా నాన్నకు ఎంతో సన్నిహితం ఉందన్నారు.తాను కూడా ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.బీవీ కుటుంబానికి బీసీలు రుణపడి ఉంటారు.మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి బివి కుటుంబాన్ని ఎల్లప్పుడు బీసీల అందరూ కలిసి రుణపడి ఉంటారని, బీవీ అంటే బీసీ అని మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బీవీ మోహన్ రెడ్డి మా నాన్నతో రాజకీయాలు చేశారు. బీవీ మోహన్ రెడ్డి కు రెట్టింపు ఎమ్మెల్యే బీవీ చేస్తున్నారు. బీవీ మోహన్ రెడ్డి మాదిరిగా బీసీలు బీవీని కచ్చితంగా గెలిపించి వారి రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఎల్లప్పుడు వారికి బీసీలు అందరూ అండగా ఉంటామని ఎమ్మెల్యే బివి కి తెలిపారు.కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేసిందనిజనసేన ఇంచార్జి రేఖ గౌడ్ తెలిపారు.ఇందుకు నిదర్శనం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గం అని జనసేన ఇంచార్జి రేఖ గౌడ్ తెలిపారు





## షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న శ్రీ ప్రగతి విద్యార్థి...,








కోట జూన్ 9 (శ్రీ చక్ర) : పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల్లో కోట మండలం లో అత్యధిక అవార్డులను శ్రీ ప్రగతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్ధులు కైవసం చేసుకున్నారని విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి.కిషోర్ తెలియజేశారు.ఈ సందర్భంగా సోమవారం తిరుపతి లోని మహతి ఆడిటోరియం లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శ్రీ ప్రగతి విద్యార్థులు పి.సాత్విక్, జి.అక్షిత,ఎమ్.రిత్విక్,శ్రీ క్రిష్ణ అవార్డులు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల నగదు పురస్కారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి. కిషోర్ మాట్లాడుతూ మండలంలో అత్యధిక అవార్డులను సొంతం చేసుకోవడం ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల సాధన,శ్రీ ప్రగతి విద్యానికేతన్ స్కూల్ ప్రణాళిక బద్దమైన విద్యాబోధనకు నిదర్శనమని, అందుకు విద్యార్థులు,ఉపాధ్యాయులు అభినందనీయులు అని తెలియజేశారు.

## కర్లపూడి లో డ్రోన్ లతో ల్యాండ్ సర్వేయింగ్..., సర్వేను పరిశీలిస్తున్న కర్లపూడి విఆర్ఓ శ్రీనివాసులు...



కోట జూన్ 9 (శ్రీ చక్ర): కోట మండలంలోని కర్లపూడి,సిద్ధవరం,కొత్తపట్నం తదితర గ్రామాల్లో భూములను డ్రోన్ల సాయంతో సర్వేయం జరుగుతుంది.ఈ సందర్భంగా సోమవారం కోట మండలం స్థానిక తాహాసిల్దారు కటారి.జయ జయ రావు ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు డ్రోన్ల సాయంతో భూములను సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ నేపథ్యంలో కర్లపూడి గ్రామంలో వీఆర్వో శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రోన్ మ్యాపింగ్ భూమి యొక్క ప్రాంతాన్ని సర్వే చేసే ప్రక్రియను ఆపరేటర్ డ్రోన్ భూమిపైకి ఎగరవేశారు. డ్రోన్ కదులుతున్నప్పుడు వాటి చిత్రాలను తీసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సాయంతో భూముల వివరాలను సేకరించే పరిస్థితులు ఉంటాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో కర్లపూడి,కొత్తపట్నం, సిద్దవరం,నెల్లూరు పల్లి కొత్తపట్నం,తదితర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో సర్వేను క్షుణ్ణంగా జరుపుతున్నారు.ఈ సర్వే ద్వారా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉంటాయని కోట తాహాసిల్దార్ కటారి. జయ జయ రావు తెలియజేశారు.

## ఆక్రమణకు గురైన సీజేఎస్ఎఫ్ భూముల పరిశీలన తక్షణమే కబ్జా చేసిన భూముల వివరాలను తెలపాలని వీఆర్వోలకు ఆదేశాలు



కోట జూన్ 9 (శ్రీ చక్ర): ఆక్రమణకు గురైన సిజేఎస్ఎఫ్ భూములను కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు సోమవారం క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కోట మండలంలోని చెందోడు గ్రామం,గూడలి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉండే 249 నుండి 291-3 లో ఉన్న సిజేఎస్ఎఫ్ భూములు ఆక్రమణకు గురైనట్లు ఇటీవలన ఓ పత్రికలో వార్త రావడం తెలిసిందే.ఈ సందర్భంగా స్పందించిన కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు సోమవారం ఆక్రమణకు గురైన ఆ ప్రదేశానికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించడంతో అక్కడ కొంతమంది భూస్వాములు ఇటీవలన బిట్టు బిట్టులుగా ఫెన్సింగ్ వేసి కబ్జా చేసినట్లు ప్రత్యక్షంగా పరిశీలించారు.దీనితో సంబంధిత వీఆర్వో,సర్వేయర్ లను పరిశీలించి తక్షణమే ఎవరి పేర్ల మీద ఎంజాయ్మెంట్ లో ఉన్నాయో,గతంలో ఎవరికైనా పట్టాలు ఇచ్చి ఉన్నాయా లేదా అనే కోణంలో విచారణ చేసి వాటి వివరాలను తమకు తెలపాలని స్థానిక తాహాసిల్దార్ కటారి జయ జయ రావు ఆదేశాలు జారీ చేశారు.ఆక్రమణకు గురైన సీజేఎస్ఎఫ్ భూముల పరిశీలన కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసులు,మండల సర్వేయర్ గోపిరెడ్డి లు ఉన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## తెలుగు నేలపై ఐపీఎల్ తరహా టీ20 లీగ్.. ఆగస్టులో ఆరంభం..!




పొట్టి క్రికెట్ స్వరూపాన్ని మార్చేసిన ఐపీఎల్ పలు దేశాల్లో టీ20 లీగ్స్‌కు బీజం వేసింది. ఐపీఎల్ సూపర్ హిట్ కావడంతో మనదేశంలో మహిళా క్రికెట్ పురోగతిని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్ (చిఖఒ)కు రూపమిచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ సంఘం (ంఅం) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా క్రికెట్ అభ్యున్నతి కోసం గతంలో నిర్వహించిన ఐపీఎల్ తరహా లీగ్‌ను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఆదివారం విజయవాడలో జరిగిన వార్షిక సమావేశంలో ఏసీఏ ప్రతినిధులు ఈ తీర్మానానికి వచ్చారు. ఇప్పటికే ఆరు పురుషుల జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తోంది ఏసీఏ. ఈ లీగ్ విజయవంతం కావడంతో మహిళా క్రికెటర్ల నైపుణ్యాలు మెరుగపరచడంతో పాటు వాళ్లకు జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకుముందు మహిళా క్రికెటర్లతో ఆంధ్రా ఉమెన్స్ టీ20 లీగ్‌ను నిర్వహించిన అనుభవమూ అసోసియేషన్‌కు ఉంది. మూడు జట్లు తలపడే ఈ టోర్నీ నిరుడు అర్ధాంతరంగా వాయిదా పడింది. అయితే.. ఈ ఏడాది మరొక జట్టును చేర్చి.. మొత్తంగా 4 టీమ్స్‌తో లీగ్‌ను జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు క్రికెట్ సంఘం పెద్దలు.'మహిళా క్రికెటర్ల కోసం ఐపీఎల్ తరహాలో టీ20 లీగ్ జరపాలనే నిర్ణయం రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభ్యున్నతి ఏసీఏ కృషికి నిదర్శనం కానుంది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(విజయవాడ ఎంపీ), కార్యదర్శి ఎస్ సతీశ్ మహిళా క్రికెట్ పురోగతికి కట్టుబడి ఉన్నారు' అని సోమవారం ఆంధ్రా క్రికెట్ సంఘం అధికారి ఒకరు వెల్లడించారు. ఆగస్టులో మహిళల టీ20 లీగ్ నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నామని ఏసీఏ వర్గాలు తెలిపాయి.కానీ, ఏకకాలంలో అటు పురుషుల, ఇటు మహిళల లీగ్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఎందుకంటే.. స్టేడియం, ఆటగాళ్ల కిట్, ఇతర సామగ్రి.. వంటివాటిని తరలించడం ఖర్చు, సమయంతో కూడిన పని. అయినా సరే ఆగస్టులో రెండు లీగ్స్‌ను జరిపేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది. ప్రస్తుతానికి నిర్వహణ వ్యయం అంతా అసోసియేషన్ చూసుకోనుంది.త్వరలోనే దీన్ని ఫ్రాంచైజీ లీగ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉంది ఏసీఏ. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రస్తుతం ఏపీ మహిళా క్రికెట్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తోంది. ఆమె సలహాలు సూచనలను ఆచరణలో పెడుతూ మహిళా క్రికెట్ కార్యక్రమాలను చూసుకునేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనుంది ఏసీఏ. అంతేకాదు పూర్తిగా మహిళా సభ్యులతో కూడిన సెలెక్షన్ కమిటీకి కూడా రూపమివ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్..?

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ ఆ జట్టును వీడనున్నాడా? చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంజూ శాంసన్ షేర్ చేసిన పోస్ట్ ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ ముగియడంతో సతీమణి చారులత రమేష్‌తో కలిసి సంజూ విదేశాల్లో పర్యటిస్తున్నాడు. అయితే తన భార్య చారులతతో కలిసి రోడ్డు దాటుతున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న సంజూశాంసన్.. ఈ పోస్ట్‌కు 'వెళ్లాల్సిన సమయం వచ్చింది'అనే క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫొటోలో సంజూ శాంసన్ పసుపు(ఎల్లో) లైన్ ధాటుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్






జట్టులోకి వెళ్తున్నాని సంజూ శాంసన్ హింట్ ఇచ్చాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు విభేదాలు తలెత్తాయనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ద్రవిడ్ ఖండించనప్పటికీ.. టీమ్ కీలక సమావేశాలకు సంజూ శాంసన్ దూరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ క్రమంలోనే సంజూ తాజా పోస్ట్‌పై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్ వచ్చేందుకు సమయం ఆసన్నమైందని కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోనీ ఆడటంపై సందేహం నెలకొంది. రిటైర్మెంట్‌పై ఎలాంటి ప్రకటన చేయని ధోనీ త్వరలోనే తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ ధోనీకి బ్యాకప్‌గా ఉర్విల్ పటేల్ అనే యువ వికెట్ కీపర్‌ను తీసుకుంది. కానీ సంజూ శాంసన్‌ను వస్తానంటే ధోనీకి సరైన రిప్లేస్‌మెంట్ అతడేనని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ భావిస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సంజూ సీఎస్‌కేలోకి రావాలని కోరుకుంటున్నారు.ఎఖఒ 2025: ఆ నలుగురు ఔట్.. ఆర్‌సీబీ వదిలేసే ఆటగాళ్ల జాబితా ఇదే!"ఎఖఒ 2025: ఆ నలుగురు ఔట్.. ఐపీఎల్ 2025 సీజన్‌లో గాయం కారణంగా సంజూ శాంసన్ 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 35.62 సగటు, 140.39 స్ట్రైక్‌రేట్‌తో 285 పరుగులు చేసాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున 4000 పరుగులు చేసిన తొలి ఆటగాడిగా సంజూ రికార్డ్ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 పరుగులు చేసి ఈ ఫీట్ సాధించాడు. గాయం కారణంగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ మాత్రమే చేసిన సంజూ శాంసన్.. కొన్ని మ్యాచ్‌ల్లోనే జట్టును నడిపించాడు. ఎక్కువ మ్యాచ్‌ల్లో రియాన్ పరాగ్ రాజస్థాన్ రాయల్స్‌కు సారథ్యం వహించాడు.

## కన్నీటి పర్యంతమైన క్రిస్టియానో రొనాల్డో

ఫుట్‌బాల్ దిగ్గజం, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో కన్నీటి పర్యంతమయ్యాడు. యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్ ఫైనల్లో స్పెయిన్‌ను ఓడించి పోర్చుగల్ విజేతగా నిలిచిన తర్వాత ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయాడు. చిన్నపిల్లాడిలా ఏడుస్తూ విజయాన్ని సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించడంతో క్రిస్టియానో రొనాల్డో తీవ్ర భాగోద్వేగానికి గురయ్యాడు.ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో పోర్చుగల్ షూటౌట్‌లో 5-3తో స్పెయిన్‌ను ఓడించింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో 40 ఏళ్ల రొనాల్డో అద్వితీయమైన ప్రదర్శనతో పోర్చుగల్‌కు చిరస్మరణీయ విజయాన్నందించాడు.



నిర్ణీత సమయంలో ఇరు జట్లు 2-2తో సమంగా నిలవగా అదనపు సమయాన్ని కేటాయించారు. అయినా ఫలితం రాకపోవడంతో షూటౌట్ ఆడించారు.ఈ మ్యాచ్ ఆరంభంలో స్పెయిన్ ప్లేయర్ మార్టిన్ జబిమెండీ 21వ నిమిషంలో గోల్ చేసి ఖాతా తెరిచాడు. అయితే 26వ నిమిషంలోనే నునో మెండీస్ గోల్ కొట్టి 1-1తో సమం చేశాడు. 45వ నిమిషంలో మైకెల్ కొట్టిన గోల్‌తో స్పెయిన్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దాంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే 61వ నిమిషంలో క్రిస్టియానో రొనాల్డో గోల్ కొట్టి 2-2తో లెక్క సరి చేశాడు. దాంతో పోర్చుగల్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఇరు జట్లు ఎంత ప్రయత్నించినా గోల్ నమోదు కాలేదు. షూటౌట్‌లో పోర్చుగల్ 5-3తో స్పెయిన్‌ను ఓడించి 6 ఏళ్ల తర్వాత టైటిల్ సొంతం చేసుకుంది.షూటౌట్ సమయంలో రోనాల్డో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. దేవుడిని ప్రార్థిస్తూ కనిపించాడు. ఆఖరి ప్రయత్నం వరకు ఉత్కంఠగా సాగిన షూటౌట్‌లో పోర్చుగల్ గోల్ కీపర్ డియోగో కోస్టా అద్భుతమైన సేవ్‌తో విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆఖరి ప్రయత్నంలో నెవెస్ నెర్వెలెస్ గోల్ కొట్టిన పోర్చుగల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. షూటౌట్‌కు రొనాల్డో దూరంగా ఉండటం గమనార్హం.పోర్చుగల్ విజయం లాంఛనం పూర్తయిన తర్వాత రొనాల్డో ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మైదానం కుప్పకూలి కన్నీటి పర్యంతమయ్యాడు. రొనాల్డో అచ్చం విరాట్ కోహ్లి తరహాలోనే భావోద్వేగానికి గురయ్యాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో టైటిల్ గెలిచిన అనంతరం కోహ్లి కూడా కన్నీటి పర్యంతమైన విషయం తెలిసిందే. ఈ విజయానంతరం క్రిస్టియానో రొనాల్డోపై పోర్చుగల్ కోచ్ మార్టినెజ్ ప్రశంసల జల్లు కురిపించాడు. దేశం గర్వపడేలా రోనాల్డో ఆడాడని కొనియాడాడు.

## ఆసీస్ ఆటగాళ్లకు చేదు అనుభవం.. లార్డ్స్‌లో ప్రాక్టీస్‌కు అనుమతి నిరాకరణ




లార్డ్స్: వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌బుధవారం నుంచి లార్డ్స్ మైదానంలో ప్రారంభంకానున్నది. దక్షిణాఫ్రికాతో ఆ ఫైనల్లో ఆడేందుకు ఆస్ట్రేలియా జట్టు అక్కడకు చేరుకున్నది. అయితే ప్రాక్టీస్ కోసం శనివారం లార్డ్స్ మైదానం వెళ్లిన ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు చేదు అనుభవం ఎదురైంది. ఆ జట్టుకు అక్కడ ప్రాక్టీస్ చేసుకునే అవకాశం దక్కలేదు. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో శిక్షణకు పర్మిషన్ దక్కలేదు. ఈ ఘటనకు చెందిన రిపోర్టు ఒకటి బయటకు వచ్చింది. ప్యాట్ కమ్మిన్స్ జట్టుకు అనుమతి దక్కకపోవడం పట్ల కారణం ఏంటో తెలిసింది.ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు ఇండియా కూడా ఇటీవల లార్డ్స్‌కు చేరుకున్నది. శనివారం ఇండియన్ జట్టు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసింది. అయితే ఆ సమయంలోనే ఆసీస్ జట్టు అక్కడకు రావడంతో వాళ్లకు ఎంట్రీ దక్కలేదు. ఇండియన్ జట్టుకు ట్రైనింగ్ కోసం పర్మిషన్ ఇచ్చినట్లు ఫాక్స్ క్రికెట్ పేర్కొన్నది. వాస్తవానికి జూన్ 11 నుంచి దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య లార్డ్స్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగాల్సి ఉంది. కానీ ఇండియన్ జట్టు జూన్ 20 నుంచి టెస్టు సిరీస్ ఆడనున్నది. శనివారం ఆసీస్ ఆటగాళ్లకు పర్మిషన్ దక్కకున్నా.. ఆదివారం మాత్రం లార్డ్స్‌లోనే ప్రాక్టీస్ చేశారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. హైకోర్టును ఆశ్రయించిన ఆర్‌సీబీ



ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవం సందర్భంగా బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన యావత్ జాతిని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ ఘటనపై ఇప్పటికే ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదైనన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. తమపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ ప్రత్యేక పిటిషన్ వేసింది. తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆర్సీబీ, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తరఫు న్యాయవాది వాదించారు. మరోవైపు ఈవెంట్ ఆర్గనైజర్ అయిన డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది.మరోవైపు తమపై దాఖలైన కేసును సవాల్ చేస్తూ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (ఖాఅం) ఇటీవలే కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జయరాం సంయుక్తంగా కర్ణాటక హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తమపై నమోదైన కేసును కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులు, ప్రభుత్వానికి సూచించింది. అనంతరం తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 13వ తేదీకి వాయిదా వేసింది. విచారణకు సహకరించాలని, న్యాయస్థానం పరిధి దాటి ఎక్కడకు వెళ్లాలన్నా ముందస్తు అనుమతి తీసుకోవాలని అర్జీదారులకు న్యాయస్థానం సూచించింది.

## స్వదేశంలో టీం ఇండియా మ్యాచ్‌లు.. బిసిసిఐ కీలక నిర్ణయం

స్వదేశంలో టీం ఇండియా ఆడే పలు మ్యాచ్‌ల విషయంలో బిసిసిఐకీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభం కాబోయే టీం ఇండియా హోం సీజనలో మార్పులు చేసింది. భారత సీనియర్ పురుషుల జట్టు.. వెస్టిండీస్, సౌతాఫ్రికాతో తలపడే మ్యాచ్‌ల వేదికలు, భారత సీనియర్ మహిళలు ఆస్ట్రేలియాతో ఆడే వన్డే సిరీస్ వేదికలు, సౌతాఫ్రికా-ఎ జట్టు, భారత-ఎ జట్టు మధ్య జరిగే మ్యాచ్ వేదికల్లో మార్పులు చేసింది.భారత సీనియర్ పురుషుల




జట్టు అక్టోబర్ 10 నుంచి 14 వరకూ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండస్‌తో జరిగే రెండో టెస్ట్ మ్యాచ్ వేదికను న్యూఢిల్లీకి బిసిసిఐ (ఃఅఅఎ) మార్చింది. ఆ తర్వాత నవంబర్ 14 నుంచి 18 వరకూ న్యూఢిల్లీలో సౌతాఫ్రికాతో జరగాల్సిన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌కి తరలించారు. మారిన మ్యాచ్‌లు మాత్రం ప్రకారమే జరుగుతాయి. ఇక భారత సీనియర్ మహిళల జట్టు సెప్టెంబర్ 14, 17, 20 తేదీల్లో చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ, చిదంబరం స్టేడియంలో రిపేర్లు జరుగుతున్న కారణంగా తొలి రెండు వన్డేలు న్యూ చండీఘడ్‌లోని పిసిఏ స్టేడియంకు, చివరి వన్డే న్యూ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంకు మార్చారు.సౌతాఫ్రికా పురుషుల-ఎ టీం నవంబర్ 13, 16, 19 తేదీల్లో భారత్-ఎ జట్టుతో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ చిన్నస్వామి స్టేడియం నుంచి రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంకు మార్చారు.

# ఎముకల బలాన్ని తగ్గించే ఆహారాలు.. ఇవి తిన్నారో.. మీ పని అంతే!



ఎముకలు మన శరీరానికి ఆధారం. అవి మనల్ని నిలబడడానికి, కదలడానికి , మన అంతర్గత అవయవాలను రక్షించడానికి సహాయపడతాయి. బలమైన ఎముకలు ఆరోగ్యకరమైన జీవనానికి చాలా అవసరం. వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడతాయి, కానీ కొన్ని రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఎముకల బలాన్ని తగ్గించే ఆహారాలు: ఉప్పు (సోడియం): అధిక మొత్తంలో ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం కోల్పోవడం జరుగుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, రెడీమేడ్ సూప్‌లలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. రోజుకు 2.3 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. "విటమిన్ బి 12 లోపం ఉందా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు!" కెఫిన్: కాఫీ, టీ , కొన్ని శీతల పానీయాలలో కెఫిన్ ఉంటుంది. అధిక కెఫిన్ తీసుకోవడం వల్ల కాల్షియం శోషణ తగ్గుతుంది . ఎముకలు బలహీనపడతాయి. రోజుకు 400 మి.గ్రా కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఆల్కహాల్: అధికంగా మద్యం సేవించడం వల్ల ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. ఎముకలు పెళుసుగా మారతాయి. ఇది ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. మహిళలు రోజుకు ఒక డ్రింక్ , పురుషులు రోజుకు రెండు డ్రింక్స్‌కు పరిమితం చేయాలి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "జీన్స్ వేసుకుని నిద్రపోతున్నారా? ఇది సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుందా?" కార్బోనేటేడ్ పానీయాలు (సోడా): కోలా , ఇతర కార్బోనేటేడ్ పానీయాలలో ఫాస్ఫారిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తుంది . ఎముకలను బలహీనపరుస్తుంది. రెడ్ మీట్ (ఎర్ర మాంసం): అధికంగా ఎర్ర మాంసం తీసుకోవడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది, దీనిని తటస్థీకరించడానికి శరీరం ఎముకల నుండి కాల్షియంను ఉపయోగిస్తుంది. చక్కెర: అధిక చక్కెర తీసుకోవడం వల్ల కాల్షియం శోషణ తగ్గుతుంది . ఎముకలు బలహీనపడతాయి. స్వీట్లు, కేకులు, కుకీలు , ఇతర తీపి పదార్థాలలో చక్కెర ఎక్కువగా ఉంటుంది"ఇనుప కడాయిలో వంట వండుతున్నారా? అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు? " ట్రాన్స్ ఫ్యాట్స్: ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్ , కొన్ని రకాల నూనెల్లో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి హానికరం . కాల్షియం శోషణను తగ్గిస్తాయి. ఫైటేట్స్: తృణధాన్యాలు, గింజలు , విత్తనాలలో ఫైటేట్స్ ఉంటాయి. ఇవి కాల్షియం శోషణను కొంత వరకు తగ్గిస్తాయి. అయితే, వీటిని నానబెట్టడం లేదా మొలకెత్తించడం ద్వారా ఫైటేట్స్ ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఆక్సలేట్స్: పాలకూర, రబర్బ్ , బీట్‌రూట్‌లో ఆక్సలేట్స్ ఉంటాయి. ఇవి కాల్షియం శోషణను తగ్గిస్తాయి. అయితే, ఈ ఆహారాలను కాల్షియంతో కలిపి తీసుకోవడం ద్వారా ఈ ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఎముకలను బలంగా ఉంచడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు: కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు: పాలు, పెరుగు, చీజ్, ఆకుకూరలు, చేపలు మరియు బాదం వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. విటమిన్ డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. సూర్యరశ్మి ద్వారా శరీరం విటమిన్ డి ని ఉత్పత్తి చేస్తుంది. ఆహార పదార్థాల ద్వారా కూడా విటమిన్ డి ని పొందవచ్చు. రెగ్యులర్ వ్యాయామం ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. బరువులు ఎత్తడం, నడవడం, మరియు యోగా వంటి వ్యాయామాలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి. ఆరోగ్యకరమైన జీవనశైలి: ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రెగ్యులర్ వ్యాయామం చేయడం , తగినంత విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఎముకలను బలంగా ఉంచుకోవచ్చు. బలమైన ఎముకలు ఆరోగ్యకరమైన జీవనానికి చాలా అవసరం. పైన పేర్కొన్న ఆహారాలను పరిమితం చేయడం , ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా ఎముకలను బలంగా ఉంచుకోవచ్చు. మీకు ఎముకల ఆరోగ్యానికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే, వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# ఇనుప కడాయిలో వంట వండుతున్నారా? అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు?

ఇనుప కడాయిలో వంట చేయడం ఆరోగ్యానికి మంచిదని చాలామంది నమ్ముతారు. ఇది నిజమే, ఇనుప పాత్రలో వంట చేయడం వల్ల ఆహారానికి కొంత ఇనుము చేరుతుంది, ఇది రక్తహీనత సమస్య ఉన్నవారికి ఉపయోగపడుతుంది. అయితే, అన్ని రకాల ఆహార పదార్థాలను ఇనుప కడాయిలో వండకూడదని మీకు తెలుసా? కొన్ని రకాల ఆహారాలు ఇనుప కడాయిలో వండటం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వాటి గురించి వివరంగా తెలుసుకుందాం.. ఇనుప కడాయిలో వండకూడని ఆహారాలు: పుల్లని ఆహారాలు: టమోటా, చింతపండు, నిమ్మరసం వంటి పుల్లని పదార్థాలను ఇనుప కడాయిలో వండకూడదు. ఈ పదార్థాలలో ఉండే ఆమ్లాలు ఇనుముతో రసాయన చర్య జరిపి ఆహారానికి రంగు, రుచి మార్చేస్తాయి. అంతేకాకుండా, ఇనుము ఎక్కువగా ఆహారంలోకి చేరడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. "విటమిన్ బి 12 లోపం ఉందా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు!" పాలకూర , వంకాయ: పాలకూర , వంకాయ వంటి కూరగాయలను కూడా ఇనుప కడాయిలో వండకూడదు. వీటిలో ఉండే కొన్ని రసాయనాలు ఇనుముతో చర్య జరిపి ఆహారం నల్లగా మారే అవకాశం ఉంది. గుడ్లు,బీట్‌రూట్: గుడ్లను ఇనుప కడాయిలో వండటం వల్ల అవి కడాయికి అంటుకుంటాయి. వాటి రుచి కూడా మారవచ్చు. బీట్‌రూట్‌లో సహజంగానే ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఇనుప కడాయిలో వండటం వల్ల ఆహారంలోని పోషకాలు తగ్గిపోయే అవకాశం ఉంది. "మూత్రంలో మంటను తేలికగా తీసుకుంటున్నారా? ఎంత డేంజరో తెలుసా?" తీపి, పిండి పదార్థాలు: పాస్తా, ఇతర పిండి పదార్థాలు ఇనుప కడాయి అడుగు భాగానికి అంటుకునే అవకాశం ఉంది, దీనివల్ల అవి మాడిపోతాయి. తీపి పదార్థాలను ఇనుప కడాయిలో వండటం వల్ల వాటి రుచి మరియు వాసన మారవచ్చు. మాంసం, చేపలు: పూర్వం ఇనుప కడాయిలో మాంసం వండేవారు, కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మాంసాన్ని ఇనుప కడాయిలో వండటం వల్ల జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉంది అని నిపుణులు చెబుతున్నారు. కొన్ని రకాల చేపలు ఇనుప కడాయికి అంటుకుని వాటి రుచిని మార్చేస్తాయి. ఇనుప కడాయిలో వంట చేయడం వల్ల వచ్చే ఇతర సమస్యలు: "నాన్ వెజ్ ఆహారంలో నిమ్మకాయ పిండుకుని తింటున్నారా? ఏం జరుగుతుందో తెలుసుకోండి!" ఆహారానికి ఇనుము ఎక్కువగా చేరడం: ఇనుప కడాయిలో వంట చేయడం వల్ల ఆహారానికి కొంత ఇనుము చేరుతుంది. ఇది ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా ఇనుము చేరడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇనుప కడాయిని సరిగ్గా శుభ్రం చేయకపోతే అది నల్లగా మారుతుంది. కొన్ని రకాల ఆహారాలు ఇనుప కడాయిలో వండటం వల్ల వాటి రుచిలో మార్పులు వస్తాయి. మరి ఏ పాత్రలు వాడాలి? ఆహార పదార్థాలను వండడానికి మీరు స్టెయిన్‌లెస్ స్టీల్, నాన్-స్టిక్ లేదా మట్టి పాత్రలను ఉపయోగించవచ్చు. అయితే ఇనుప కడాయిని ఉపయోగించే ముందు దానిని నూనెతో బాగా కడిగి వేడి చేయాలి. వంట చేసిన తర్వాత కడాయిని వెంటనే శుభ్రం చేయాలి. కడాయిని పొడిగా ఉంచాలి, లేకపోతే అది తుప్పు పట్టే అవకాశం ఉంది. ఇనుప కడాయిలో వంట చేయడం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, అన్ని రకాల ఆహారాలను అందులో వండకూడదు. పైన చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు సరైన పాత్రను ఎంచుకోవడం మంచిది.



# మూత్రంలో మంటను తేలికగా తీసుకుంటున్నారా? ఎంత డేంజరో తెలుసా?




మూత్రంలో మంట అనేది ఒక సాధారణ సమస్య, ఇది పురుషులు, స్త్రీలు ఇద్దరినీ బాధించవచ్చు. ఇది మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మంట లేదా కుట్టడం వంటి అనుభూతిని కలిగిస్తుంది. ఈ లక్షణం అనేక కారణాల వల్ల సంభవించవచ్చు, కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతంగా కూడా ఉండవచ్చు. కాబట్టి, మూత్రంలో మంటను తేలికగా తీసుకోకూడదు . అవసరమైతే వైద్యుడిని సంప్రదించాలి. మూత్రంలో మంటకు గల కారణాలు: మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ ఇది మూత్రంలో మంటకు అత్యంత సాధారణ కారణం. బాక్టీరియా మూత్ర నాళంలోకి ప్రవేశించినప్పుడు ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. స్త్రీలు పురుషుల కంటే ఎక్కువగా జుఎ బారిన పడతారు. జుఎ లక్షణాలు మూత్రంలో మంటతో పాటు, తరచుగా మూత్ర విసర్జన, మూత్ర విసర్జన చేయాలనే అత్యవసర కోరిక, కడుపు నొప్పి , వెన్ను నొప్పిని కలిగి ఉంటాయి. "విటమిన్ బి 12 లోపం ఉందా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు!" లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు (ూఎబ): క్లామిడియా, గనేరియా , ట్రైకోమోనియాసిస్ వంటి ూఎబ కూడా మూత్రంలో మంటను కలిగిస్తాయి. ఈ ఇన్ఫెక్షన్లు లైంగిక సంబంధం ద్వారా వ్యాపిస్తాయి. లక్షణాలు జననేంద్రియాల నుండి స్రావాలు, దురద , నొప్పిని కలిగి ఉంటాయి. మూత్ర నాళాల వాపు: ఇది మూత్ర నాళం యొక్క వాపు, ఇది బాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది. యురేథ్రైటిస్ లక్షణాలు మూత్రంలో మంట, జననేంద్రియాల నుండి స్రావాలు మరియు నొప్పిని కలిగి ఉంటాయి. "నాన్ వెజ్ ఆహారంలో నిమ్మకాయ పిండుకుని తింటున్నారా? ఏం జరుగుతుందో తెలుసుకోండి!"ఖనీలివతీవట ఃఎప్రోస్టేట్ వాపు :ఇది ప్రోస్టేట్ గ్రంథి యొక్క వాపు, ఇది పురుషులలో మాత్రమే ఉంటుంది. ప్రోస్టేటిస్ లక్షణాలు మూత్రంలో మంట, మూత్ర విసర్జనలో ఇబ్బంది, కటి నొప్పి మరియు వీపు నొప్పిని కలిగి ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు: మూత్రపిండాల్లో రాళ్లు మూత్ర నాళంలోకి వెళ్ళినప్పుడు, అవి మూత్రంలో మంటను కలిగిస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ల లక్షణాలు తీవ్రమైన కడుపు నొప్పి, వెన్ను నొప్పి, వికారం మరియు వాంతులు కలిగి ఉంటాయి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల కూడా మూత్రంలో మంట వస్తుంది రసాయన చికాకు: కొన్ని సబ్బులు, లోషన్లు మరియు ఇతర ఉత్పత్తులు మూత్ర నాళాన్ని చికాకు పెట్టవచ్చు . మూత్రంలో మంటను కలిగిస్తాయి. కొన్ని మందులు మూత్రంలో మంటను దుష్ప్రభావంగా కలిగిస్తాయి. . మూత్రంలో మంట లక్షణాలు: జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "నోటి దుర్వాసనను తేలిగ్గా తీసుకుంటున్నారా? ఇది ఎంత ప్రమాదమో తెలుసా?" మూత్రంలో మంట యొక్క ప్రధాన లక్షణం మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మంట లేదా కుట్టడం వంటి అనుభూతి. ఇతర లక్షణాలు కారణాన్ని బట్టి మారుతూ ఉంటాయి. తరచుగా మూత్ర విసర్జన, మూత్ర విసర్జన చేయాలనే అత్యవసర కోరిక రావడం. మూత్ర విసర్జనలో ఇబ్బంది. కడుపు నొప్పి, వెన్ను నొప్పి, జననేంద్రియాల నుండి స్రావాలు, దురద, వికారం, వాంతులు వంటి లక్షణాలు సాధారణంగా కన్పిస్తాయి. వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి: తీవ్రమైన మూత్రంలో మంట, మూత్రంలో రక్తం, జ్వరం, వెన్ను నొప్పి, వికారం , వాంతులు వంటి లక్షణాలు ఉంటే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మూత్రంలో మంటకు చికిత్స: మూత్రంలో మంటకు చికిత్స కారణం యాంటీబయాటిక్స్ అవసరం కావచ్చు. ూఎబ లకు కూడా యాంటీబయాటిక్స్ లేదా ఇతర మందులు అవసరం కావచ్చు. మూత్రపిండాల్లో రాళ్లకు మందులు లేదా శస్త్రచికిత్స అవసరం కావచ్చు. ఇతర కారణాల వల్ల వచ్చే మూత్రంలో మంటకు కారణాన్ని బట్టి చికిత్స ఉంటుంది. రోజుకు తగినంత నీరు త్రాగాలి. మూత్ర విసర్జనను ఆపుకోకూడదు. లైంగిక సంబంధాల సమయంలో సురక్షితమైన పద్ధతులను పాటించాలి. జననేంద్రియ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. చికాకు కలిగించే రసాయనాలను నివారించాలి. మూత్రంలో మంట అనేది ఒక అసౌకర్యమైన సమస్య, కానీ ఇది సాధారణంగా చికిత్స చేయగలదు. మీకు ఈ లక్షణాలు ఉంటే, సరైన రోగ నిర్ధారణ , చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. స్వీయ వైద్యం చేయకుండా ఉండటం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

# జుట్టు రాలిపోతుందా.? అయితే ఇలా ట్రై చేస్తే చాలు కొత్త జుట్టు కూడా వస్తుంది.

ఉసిరికాయ షాట్ జుట్టు సమస్యలకు ఒక అద్భుతమైన సహజ పరిష్కారం. ఉసిరికాయ లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉసిరికాయ షాట్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేయాలి, ఇంకా ఇతర వివరాలు ఇక్కడ తెలుసుకుందాం... ఉసిరికాయ షాట్ యొక్క ప్రయోజనాలు: ఉసిరికాయలో విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది , కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఉసిరికాయలోని యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, తద్వారా జుట్టు పెరుగుదల ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరికాయలో యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చుండ్రును సమర్థవంతంగా నివారించడంలో సహాయపడతాయి. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఉసిరికాయ జుట్టు యొక్క సహజ రంగును కాపాడటానికి సహాయపడుతుంది , తెల్ల జుట్టును నివారిస్తుంది. ఉసిరికాయ స్కాల్ప్ యొక్క జూఊ స్థాయిని సమతుల్యం చేస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్కాల్ప్‌ను ప్రోత్సహిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "నోటి దుర్వాసనను తేలిగ్గా తీసుకుంటున్నారా? ఇది ఎంత ప్రమాదమో తెలుసా?" ఉసిరికాయ షాట్ ఎలా తయారు చేయాలి: ంతిఎఇఖీఎాఇఓఇఔ ఉసిరికాయ షాట్ తయారు చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఇక్కడ రెండు సులభమైన పద్ధతులు ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఉసిరికాయ జ్యూస్ రూపంలో తీసుకోవడం."అరటి పండు, బొప్పాయి పండు కలిపి తింటే జరిగేదిదే.. జాగ్రత్త!" 1. ఉసిరికాయ జ్యూస్ నుండి: కావలసిన పదార్థాలు: ఉసిరికాయలు - 4-5 నీరు - 1/2 కప్పు తేనె లేదా బెల్లం (రుచికి తగినంత) తయారీ విధానం: ఉసిరికాయలను కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి. బ్లెండర్‌లో ఉసిరికాయ ముక్కలు మరియు నీరు వేసి బాగా బ్లెండ్ చేయండి. జ్యూస్‌ను వడకట్టి గ్లాసులో పోయండి. రుచికి తగినంత తేనె లేదా బెల్లం కలుపుకోండి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ షాట్ తీసుకోండి. 2. ఉసిరికాయ పొడి నుండి: జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "విటమిన్ బి 12 లోపం ఉందా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు!" కావలసిన పదార్థాలు: ఉసిరికాయ పొడి - 1 టీస్పూన్ నీరు - 1 కప్పు నిమ్మరసం - కొన్ని చుక్కలు తయారీ విధానం: ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఉసిరికాయ పొడి వేసి బాగా కలపండి. కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. నిమ్మరసం కొన్ని చుక్కలు కలుపుకొని తాగండి. ఉదయం లేదా సాయంత్రం ఈ షాట్ తీసుకోండి. ఉసిరికాయ షాట్ తీసుకునే విధానం: ఉసిరికాయ షాట్‌ను రోజుకు ఒకసారి తీసుకోవడం మంచిది. ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. రుచి కోసం తేనె, బెల్లం లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. ప్రతిరోజు తీసుకోవడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ంటలవతీబితిబవఎవనిబి అయితే కొంతమందికి ఉసిరికాయ వల్ల ఎసిడిటీ సమస్యలు రావచ్చు. అలాంటప్పుడు వైద్య సలహా తీసుకోవడం మంచిది. గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉసిరికాయ షాట్ తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు ఉసిరికాయ షాట్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. ఇతర ఉపయోగకరమైన చిట్కాలు: ఉసిరికాయ షాట్‌తో పాటు, మీరు ఉసిరికాయ నూనెను కూడా జుట్టుకు ఉపయోగించవచ్చు. ఇది జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మరియు తగినంత నీరు త్రాగడం కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా జుట్టు రాలడాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఉసిరికాయ షాట్ ఒక సహజమైన , ప్రభావవంతమైన పరిష్కారం. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీరు ఆరోగ్యకరమైన , అందమైన జుట్టును పొందవచ్చు.






# వీరమల్లు : జనాలు అసూయ పడుతున్నారట!



పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెలలో విడుదల కావాల్సి ఉన్నా వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం కావడంతో వాయిదా పడ్డ విషయం తెల్సిందే. ఈ నెల చివరి వరకు విడుదల చేయాలని భావించినప్పటికీ అది సాధ్యం కాదని తేలిపోయింది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే జులైలో సినిమా విడుదల ఉండే అవకాశం ఉంది. థియేట్రికల్ బిజినెస్ కాలేదు అంటూ పుకార్లు వినిపిస్తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు కొట్టి పారేశారు. సినిమాకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసంను దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పుకొచ్చాడు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో దర్శకుడు జ్యోతికృష్ణ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మచిలీపట్నంలో బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ప్రభుత్వం తరపున మంత్రులతో పాటు, పలువురు ఎమ్మెల్యేలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిహర వీరమల్లు సినిమా టీం సైతం అక్కడ సందడి చేశారు. హీరోయిన్ నిధి అగర్వాల్ చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ప్రేక్షకులను అలరించింది. ముఖ్యంగా ఆమె వేసిన స్టెప్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అంతే కాకుండా పలువురు ప్రముఖులు పవన్ కళ్యాణ్ గురించి, ఆ సినిమాల గురించి వ్యాఖ్యలు చేశారు. క్రిష్ హరిహర వీరమల్లు సినిమా నుంచి తప్పుకోవడంతో జ్యోతికృష్ణ ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలను తీసుకున్న విషయం తెల్సిందే. బీచ్ ఫెస్టివల్‌లో ఆయన మాట్లాడుతూ సినిమాపై అంచనాలు పెంచారు. . పవన్ కళ్యాణ్ గారితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను పవన్ కళ్యాణ్ సర్‌ను డైరెక్ట్ చేయడం చూసి చాలా మంది అసూయ పడుతున్నారు. నాకు పవన్ సర్‌తో కలిసి వర్క్ చేసే అవకాశం రావడంను చూసి చాలా మంది అసూయ పడుతున్న విషయంను నేను గుర్తించాను. ఎంతో అదృష్టం ఉంటే తప్ప ఇలాంటి అవకాశం దక్కదు అనే ఉద్దేశంతో జ్యోతికృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ గారు నాకు అప్పగించిన పనికి పూర్తి న్యాయం చేశాను అని భావిస్తున్నాను. సినిమాను చూసిన తర్వాత పవన్ సర్ నాతో మాట్లాడారు. దాదాపు గంట సమయం నాతో సినిమా గురించి మాట్లాడుతూ ప్రశంసించారు. మరోసారి నాతో కలిసి సినిమా చేయాలని కోరికను ఆయన వ్యక్తం చేశారు. నాకు ఎప్పటికీ ఆయన మాటలు గుర్తుండి పోతాయి. హరిహర వీరమల్లు సినిమా పీరియాడిక్ డ్రామాగా రూపొందింది. ఈ సినిమాలో పవన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా విభిన్నమైన గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, కీలక పాత్రలో బాలీవుడ్ బ్యూటీ నటించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డ్ గ్రహీత కీరవాణి సంగీతాన్ని అందించారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాను ఏఎం రత్నం నిర్మించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉన్న కారణంగా దాదాపుగా ఈ సినిమా మూడు ఏళ్లు ఆలస్యం అయింది. ఈ మూడు ఏళ్ల ఎదురుచూపులకు తగ్గట్లుగా ఈ సినిమా ఉంటుందా అనేది వచ్చే నెలలో విడుదల తర్వాత క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# స్పిరిట్ మూవీ.. దీపిక అండ్ టీమ్ అసలు బాధ అదా?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ముఖ్యంగా స్పిరిట్ మూవీతో హాట్ టాపిక్ గా మారింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న ఆ సినిమాలో దీపికను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు ఎప్పటి నుంచి టాక్ వచ్చింది. కానీ ఆమెను తప్పించి యంగ్ అండ్ క్రేజీ బ్యూటీ త్రిప్తి డిమ్రిని రంగంలోకి దించారు సందీప్ వంగా. ఆ సమయంలో మూవీ స్టోరీ లీక్ చేస్తున్నారని ఆయన సోషల్ మీడియాలో మండిపడ్డారు. డర్టీ పీఆర్ గేమ్స్ అని కామెంట్ చేశారు. ఇదేనా ఫెమినిజమ్ అని దీపికను ఇండైరెక్ట్ గా క్వశ్చన్ చేశారు. ఏం చేసుకున్నా పర్లేదు.. మొత్తం స్టోరీ లీక్ చేసుకోమని వార్నింగ్ ఇచ్చారు. సందీప్ వంగా పోస్ట్ తర్వాత అసలేం జరిగిందోనని అంతా మాట్లాడుకున్నారు. అయితే దీపిక అనేక కండిషన్స్ పెట్టిందని టాక్ వినిపించింది. ఒక బిడ్డకు ఇటీవల తల్లి అయిన దీపిక రోజుకు తక్కువ గంటలు మాత్రమే పనిచేస్తాననడం, ఎక్కువ పారితోషికం కూడా అడగడంతో సందీప్ ను ఆమెను తప్పించారని వార్తలు వచ్చాయి. అయితే దీపిక కండీషన్స్ పై డిస్కస్ చేయొచ్చని, అంతే గానీ స్టోరీ లీక్ చేయడం కరెక్ట్ కాదని అనేక మంది అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్టోరీ లీక్ చేయడం వెనుక అసలు కారణం.. త్రిప్తి డిమ్రిని ఫిమేల్ లీడ్ గా ఫిక్స్ చేయడమేనని అంతా డిస్కస్



చేసుకుంటున్నారు. ప్రభాస్ తో యంగ్ బ్యూటీ స్క్రీన్ ను పంచుకుంటుందని ఆమె అంగీకరించలేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు ఆ విషయం వైరల్ గా మారడంతో.. ఇది అస్సలు కరెక్ట్ కాదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. యంగ్ బ్యూటీస్ ను ఎంకరేజ్ చేయాలని.. అంతే గానీ ఇలా అస్సలు అంగీకరించకుండా ఉండకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. త్రిప్తి డిమ్రితోపాటు మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నారు. బాలీవుడ్ బడా నిర్మాత భూషణ్ కుమార్ రూ.300 కోట్ల బడ్జెట్ తో నిర్మించనున్నారు. మరి సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో వేచి చూడాలి.

# రణబీర్ రామాయణం.. రంగంలోకి మరో అగ్ర నటుడు!

నితేష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణం' సినిమా భారతీయ సినిమా పరిశ్రమలో భారీ హైప్‌ను సృష్టిస్తోంది. నమిత్ మల్హోత్రా, హీరో యష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది, మొదటి భాగం దీపావళి 2026లో, రెండవ భాగం 2027లో వచ్చే అవకాశం ఉంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా నటిస్తున్న ఈ సినిమా భారీ ఎఈచీ, భారతీయ సంస్కృతి ఆధారంగా రూపొందుతోంది.ఇక సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్న ఈ సినిమా ఇప్పటికే క్యాస్టింగ్ తో అభిమానులను ఆకర్షించింది.



ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు ముంబైలో భారీ సెట్‌లో జరుగుతోంది, హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నారిస్ యాక్షన్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నాడు. ఈ సినిమా రూ. 850 కోట్ల బడ్జెట్‌తో భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ఖరీదైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.రణబీర్ కపూర్ లార్డ్ రాముడిగా ఇంటెన్స్ లుక్‌తో, యష్ రావణుడిగా భారీ లుక్‌లో కనిపించనున్నాడు. ఇక సినిమా భారతీయ పురాణాన్ని గ్లోబల్ స్థాయిలో చూపించేలా రూపొందుతోందని టీమ్ ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, 'రామాయణం' సినిమా ఇప్పుడు మరింత పెద్దదిగా మారింది, బాలీవుడ్ నటుడు వివేక్ ఓబరాయ్ ఈ చిత్రంలో చేరనున్నాడట. విద్యుత్జిహ్వా అనే డెమన్ ప్రిన్స్ పాత్రలో నటిస్తాడని తెలుస్తోంది. ఈ పాత్ర సూర్పనఖ భర్తగా కనిపించనుంది.రకుల్ ప్రీత్ సింగ్ సూర్పనఖల పాత్రలో నటిస్తోంది. విద్యుత్జిహ్వా రావణుడితో (యష్) పలు సన్నివేశాల్లో కనిపించే అవకాశం ఉందని, ఈ పాత్ర సినిమాకు కొత్త ఆకర్షణను జోడిస్తుందని అభిమానులు అంటున్నారు. ఇక వివేక్ ఓబరాయ్ 'కంపెనీ', 'ఓమ్కారా', 'క్రిష్ 3'లాంటి సినిమాలతో తన నటనతో మెప్పించాడు. ఈ సినిమాలో ఆయన డెమన్ ప్రిన్స్‌గా నటించడం ఈ చిత్రాన్ని మరింత ఆసక్తికరంగా మార్చనుంది



# రహస్య శక్తులతో 'శంబాల' టీజర్

తెలుగు సినిమాల్లో విభిన్న కంటెంట్‌కు ఎల్లప్పుడూ మంచి ఆదరణ ఉంటుంది. ఇక ఈసారి యువ హీరో ఆది సాయి కుమార్ కూడా అదే తరహాలో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్' అనే సినిమాను ఎనౌన్స్ చేసినప్పుడే మంచి పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసింది. ఇక టైటిల్‌కి తగినట్లుగానే టీజర్ తో మరింత హైప్ క్తియేట్ చేశారు. మిస్టరీ, మేజిక్, మరియు మానవ విపత్తుల సన్నివేశాలతో టీజర్ హైలెట్ అయ్యింది. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇక యంగ్ హీరో ఆది సాయికుమార్‌కు ఇది పూర్తిగా డిఫరెంట్ అవతార్ అనే చెప్పాలి. ఇప్పటి వరకూ అతనిలో చూడని లుక్, యాక్షన్ మరియు ఇంటెన్సిటీ ఈ టీజర్‌తో బయటకు వచ్చింది. ఇందులో మొదట వినిపించిన వాయిస్ ఓవర్ "ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి?" అనే లైనే సినిమాపై ఆసక్తిని కలిగించేసింది. "పంచభూతాల్ని శాసించగల శక్తి" అనే డైలాగ్స్ తో కథలో ఉన్న గంభీరతను తెలియజేస్తోంది. శాస్త్రానికి మించిన శక్తులను గుర్తించే ప్రయత్నంగా ఈ కథ ఉందనిపిస్తోంది. టీజర్‌లో చూపించిన విజువల్స్ నిజంగా కొత్తగా ఉన్నాయి. ప్రవీణ్ కె. బంగారి సినిమాటోగ్రఫీకి టాప్ లెవెల్ అనిపించేంత స్థాయిలో బిజీ నైరేటివ్‌ని బలంగా అందించాయి. మరోవైపు శ్రీచరణ్ పాకాల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు బూస్ట్ ఇచ్చింది. విజువల్ ట్రీట్‌తో పాటుగా ఆడియో వాతావరణం కూడా అదిరిపోయేలా ఉంది. కథలో ఊరి మీద పడిన ఒక ఉల్క రూప శక్తి కారణంగా ప్రజలు చనిపోవడం, మానసికంగా ఇబ్బంది పడడం వంటి అంశాలు కథలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం హారర్ కాదు... సైంటిఫిక్ థ్రిల్లర్ కూడా కాదనిపిస్తోంది. ఇది రెండు కోణాల్లో నడిచే మిస్టిక్ డ్రామా అని అనిపిస్తోంది. ఆ శక్తిని ఛేదించేందుకు వచ్చిన హీరో పాత్రలో ఆది సాయి కుమార్ కొత్తగా కనిపించాడు. సీరియస్ పోలీస్ లుక్కులో నటనలో కొత్త లోయర్స్‌ని టచ్ చేశాడు. ఇంతవరకూ ఫ్యామిలీ డ్రామా, కమర్షియల్ ఫార్ములాల్లో కనిపించిన ఆది... ఇప్పుడు మిస్టరీ థ్రిల్లర్‌కి తగ్గ యాక్టింగ్ స్కోప్ ఉన్న పాత్రలో మెప్పించనున్నాడన్న నమ్మకం కలుగుతోంది. టీజర్‌లో విలన్స్, మిస్టిక్ ఎలిమెంట్స్, భయానక వాతావరణం అన్నీ పర్ఫెక్ట్ గా బ్యాలెన్స్ అయి ఉన్నాయి. ఈ రోజుల్లో ఆడియెన్స్ రేంజ్ కు తగ్గ స్కేల్‌కు తగిన సినిమాగా శంభాలా నిలవబోతుందన్న ఆశ ఉత్పన్నమవుతోంది. ఈ టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే సినిమా మీద బజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఇదివరకే మేకింగ్ వీడియోలతో అంచనాలు పెంచిన చిత్రబృందం, ఇప్పుడు టీజర్‌తో మరింత క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఇక త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**